జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 4 జూన్ 2026 పేజీలు : 14

2 లో..

అటవీ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

అడిషనల్ ఎస్పీ భుజంగరావు మామ ఇంట్లో ఏసీబీ సోదాలకు వచ్చిన అధికారులు

తుంగతుర్తి, జూన్ 3, (ప్రజా జ్యోతి):

ఫోన్ టాపింగ్ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉండి సస్పెన్షన్ లో ఉన్న అడిషనల్ ఎస్పీ భుజంగరావు మామ తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఏ సి పి దుగ్యాల రాజేశ్వరరావు ఇంట్లో బుధవారం ఉదయం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించేందుకు వచ్చారు.అట్టి ఇంటికి తాళం వేసి ఉండడంతో ఒక అరగంట వేచి చూసిన అనంతరం తిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ...ప్రస్తుతం ఇంటిలో ఎవరూ లేరని ఇంటికి తాళం వేసి ఉండటంతో పూర్తిస్థాయిలో విచారణ చేపట్ట లేకపోయామని తదుపరి విచారణ చేయనున్నట్టు పేర్కొన్నారు.

జూన్ 10లోపు పాఠశాలల మరమ్మతు పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్

నల్గొండ జూన్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):

విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అన్ని మరమ్మతు పనులను జూన్ 10లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు), ఆర్‌సీఓలు, సంక్షేమ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బడిబాట కార్యక్రమం ఏర్పాట్లు, యన్ ఆర్ జి ఇ యస్ నిధుల వినియోగం, పాఠశాల భవనాల మరమ్మతులు, పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, అంగన్‌వాడీ కేంద్రాల సౌకర్యాలు, కేజీబీవీలలో పెండింగ్ పనులు, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ, సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులు, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,...మిగతా 2లో

డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ధర్నా

సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి హామీతో ధర్నా విరమణ

భువనగిరి,జూన్ 3(ప్రజాజ్యోతి)భువనగిరిపట్టణంలోని డబుల్,బెడ్ రూమ్ లబ్ధిదారులు,అందరు కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని పట్టాలు,ఇచ్చి చాలా రోజులు అవుతుందని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా కలెక్టర్,ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి లబ్ధిదారులతో మాట్లాడి డబల్ బెడ్ రూం ఇండ్లలో మిగులు పనులు,ఏవైతే ఉన్నాయో కాంట్రాక్టర్ పిలిచి వెంటనే, 2నెలల్లో,పూర్తి చేయించి లబ్ధి దారులకు అందజే స్తామని హామీ, ఇవ్వడం తో ధర్నా విరమింప చేసి లబ్ధిదారులు సంతోషం గా వెళ్లిపోయారు.ఈ కార్యక్రమం లో లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజల భాగ స్వామ్యంతోనే కార్యక్రమాల నిర్వహణ

2

:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచే యాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో..

అటవీ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

నాగార్జునసాగర్,జూన్,3 ప్రజా జ్యోతి

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ అటవీ డివిజన్ కార్యాలయం పరిధిలో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.హిల్ కాలనీలోని అటవీ శాఖ కార్యాలయంలో ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీని ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సంగీత జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా జూన్ 3వ తేదీన అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం గా నిర్వహిస్తారని దీనితోపాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించామన్నారు.ఈ ర్యాలీ అటవీ శాఖ కార్యాలయం నుండి హిల్ కాలనీ ఇందిరాగాంధీ సర్కిల్ వరకు కొనసాగించామన్నారు.పర్యావరణాన్ని సమతుల్య పరచడంలో వృక్షాల పాత్ర ప్రముఖమైందని వృక్ష సంపదను కాపాడుకుంటూ వాటి సంఖ్యను పెంచుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ గౌతమ్,సెక్షన్ ఆఫీసర్ రమేష్ మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

కలెక్టర్ అనురాగ్ జయంతి

వలిగొండ, జూన్ 3(ప్రజా జ్యోతి న్యూస్):

ధాన్యం కొనుగోలు, ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. బుధవారం వలిగొండ మండలం నాగారంలోని వాసవి రైస్ మిల్లును రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లులో ప్రస్తుతం ధాన్యం లోడుతో ఎన్ని లారీలు ఉన్నాయో తెలుసుకుని, వచ్చిన లారీలను వెంటనే అన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి రోజు మిల్లుకు వచ్చే ధాన్యం లోడుతో కూడిన లారీల సంఖ్య, ఒక్కో లారీ అన్‌లోడ్‌కు పట్టే సమయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లారీ వచ్చిన వెంటనే హమాలీల ద్వారా అన్‌లోడింగ్ చేపట్టాలని, అవసరమైతే అదనపు హమాలీలను నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం

లోడుతో వచ్చిన వాహనాలు మిల్లుల వద్ద నిలిచిపోకుండా చూడాలని, ఏ రోజు వచ్చిన లారీని అదే రోజు అన్‌లోడ్ చేసి తిరిగి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ తనిఖీలో జిల్లా సివిల్ సప్లై అధికారి రోజారాణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమాల నిర్వహణ

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 03(ప్రజాజ్యోతి)

:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.జూన్ 4, 6, 8, 10వ తేదీలలో నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో వేబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వీటిని విజయవంతం చేయాలని ఆదేశించారు.కలెక్టరేట్ లో వర్షాకాల ముందస్తు చర్యలు, శానిటేషన్, తాగునీరు, ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో తప్పనిసరిగా గ్రామ సభలు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ సభలకు మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని, ఇందుకు సంబంధించిన సిబ్బంది వివరాలను తక్షణమే సమర్పించాలని ఆదేశించారు.ఎండాకాలం తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, గ్రామ సభలను ఉదయమే నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.సభలు జరిగే చోట తాగునీరు వంటి అన్ని కనీస మౌలిక వసతులు కల్పించాలని, షెడ్యూల్ వివరాలను గ్రామాల్లో ముందే చాటింపు వేయించి ప్రజలకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఈ వర్షాకాలంలో జిల్లాలో సాధారణం కంటే కొంత తక్కువ వర్షపాతం నమోదయ్యే ఆస్కారం ఉందని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం ఎక్కువగా పండుతుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులను క్రాప్ డైవర్షన్ వైపు ప్రోత్సహించాలన్నారు. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు గ్రామ సభల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై క్షేత్రస్థాయిలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బీఎల్ఓలు ప్రతి ఇంటికీ తిరిగి ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తారని తెలిపారు.

జూన్ 10లోపు పాఠశాలల మరమ్మతు పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ తదితర మౌలిక వసతులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలను పూర్తిచేసి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలల్లో ప్రహరీ గోడల

నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల్లో మూత్రశాలలు, తాగునీటి సౌకర్యాల కల్పన, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపడుతున్న పనులు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు యూనిఫాంలను అందజేయాలని, వాటి కుట్టు పనులను స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో బియ్యం నిల్వలు, వంటశాలలు, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్స్, తరగతి గదుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా విద్యుత్, ప్లంబింగ్ వ్యవస్థలను పూర్తిగా తనిఖీ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని చెప్పారు. పాఠశాలల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలని, జీరో అడ్మిషన్లు ఉన్న

పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి నమోదు సంఖ్య పెంచాలని అధికారులకు సూచించారు. జూన్ 12లోపు విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని ఆదేశించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు ఏఐ ఆధారిత తరగతులు నిర్వహించాలని, పాఠశాలలలోనే ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషల్లో ప్రావీణ్యం సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ పబ్లిక్ మోడల్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర రావు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పిడి శేఖర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పాడి గేదె మృతి

ఆత్మకూర్ (ఎం), జూన్ 3:

మండల పరిధిలోని ఖప్రాయపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు రొండ్ల సునీల్ రెడ్డి (తండ్రి: నర్సిరెడ్డి)కు చెందిన పాడి గేదె విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం, ఈరోజు ఉదయం సుమారు 6:40 గంటలకు కట్టివేసిన తాడు తెగిపోవడంతో గేదె సమీపంలో ఉన్న పచ్చగడ్డి మేస్తూ వెళ్లింది. ఈ క్రమంలో కరెంట్ స్తంభానికి కట్టివున్న త్రీ-ఫేజ్ మోటార్ స్టార్టర్ వైరు గేదె కొమ్ములకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతిచెందిన గేదె విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పుల్లాయిగూడెం జేఎల్ఎం భాస్కర్ ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ ఘటనతో రైతు కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి రైతుకు తగిన పరిహారం అందించాలని వారు కోరుతున్నారు.

టియుడబ్ల్యూ జె - ఐజేయు నూతన కార్యవర్గం ఏకగ్రీవం

- అధ్యక్షులుగా పాకాల నర్సింహా,ప్రధాన కార్యదర్శిగా టి.కె.ప్రకాష్ ఎన్నిక

- జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం నూతన కార్యవర్గం

నాగార్జునసాగర్,జూన్ 3 ప్రజా జ్యోతి

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాగార్జునసాగర్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బుధవారం నకరికల్ లో నిర్వహించిన జిల్లా మహాసభల సందర్భంగా జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ జరిగింది,నాగార్జున సాగర్ పట్టణ గౌరవ అధ్యక్షులు గా శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డిలు,అధ్యక్షులుగా పాకాల నర్సింహా,ప్రధాన కార్యదర్శి,టి.కె.ప్రకాష్ ,కోశాధికారి భూపతి రవీందర్,ఉపాధ్యక్షులు గా కోడా అప్పారావు,యాళ్ల విజయ్,సహాయ కార్యదర్శులుగా యెబు రాజు,శివరాం ప్రసాద్,ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన జిల్లా నాయకత్వానికి,తోటి జర్నలిస్ట్ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాగార్జునసాగర్ పరిధిలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి,వారి సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటూ కమిటీని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు,

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

- హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర,జిల్లా నాయకులు

నాగార్జునసాగర్ జూన్ 3 ప్రజాజ్యోతి

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు,బుధవారం నకిరేకల్ పట్టణంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్గొండ జిల్లా స్థాయి మహాసభలు ఘనంగా నిర్వహించా రు,సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన మహాసభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సంఘ బలోపేతం,జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ,సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు,

మహాసభలో భాగంగా నల్గొండ జిల్లా నూతన కమిటీలను ప్రకటించారు,ఇందులో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా నాగార్జునసాగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన వరుసగా రెండోసారి ఈ కీలక పదవికి ఎన్నిక కావడం విశేషం.జర్నలిస్టు వర్గాల్లో ఆయనకు ఉన్న ఆదరణ,నమ్మకం, సేవాభావానికి ఈ ఎన్నిక నిదర్శనమని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎన్నికైన అనంతరం దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కుల కోసం ప్రత్యేక కృషి చేస్తానని ఆయన తెలిపారు,జర్నలిస్ట్ వృత్తి భద్రత,సంక్షేమం, ప్రభుత్వ పరంగా రావలసిన గుర్తింపు కార్డుల కోసం కృషి చేస్తాను,ప్రతి జర్నలిస్టు సమస్యను తన సొంత సమస్యగా భావించి స్పందిస్తానని హామీ అన్నారు,వృత్తిపరమైన శిక్షణ,సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.తనపై నమ్మకంతో ప్రెస్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుని,బాధ్యతలు అప్పగించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర,జిల్లా నాయకత్వాని కి,కార్యవర్గ సభ్యులకు,జిల్లా జర్నలిస్టులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నియోజకవర్గ అధ్యక్షులుగా వడ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి ఎన్నిక

- రాష్ట్ర,జిల్లా నాయకత్వ సమక్షంలో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నాగార్జునసాగర్ జూన్ 3 ప్రజా జ్యోతి

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే - ఐజేయు నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా వడ్లపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం నకిరేకల్ పట్టణంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్గొండ జిల్లా స్థాయి మహాసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా,సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ నూతన అధ్యక్షుడిగా వడ్లపల్లి వెంకటేశ్వర రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి, నియోజకవర్గ జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమం,సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. ఎన్నిక పట్ల స్థానిక జర్నలిస్టులు,పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల నూతన కార్యవర్గం

-నూతన అధ్యక్షుడుగా కూన్ రెడ్డి బాలకోటి రెడ్డి

నిడమానూరు, జూన్ 03(ప్రజాజ్యోతి): టీ యు డబ్ల్యూ జే(ఐజేయు) నిడమనూరు మండల నూతన కార్యవర్గాన్ని నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి సమక్షంలో బుధవారం నకిరేకల్ లో జరిగిన జిల్లా మహాసభలో సబ్యులు ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. టీయుడబ్ల్యుజే (ఐజేయు) మండల అధ్యక్షుడిగా కున్ రెడ్డి బాలకోటి రెడ్డి (తొలిసాక్షి), ప్రధాన కార్యదర్శి బత్తుల సూరయ్య (వార్త), ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్ రెడ్డి(ప్రజాజ్యోతి), కోశాధికారి జువ్వి రాజు (మనతెలంగాణ) లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన్నట్లు ఆయన బుధవారం మహాసభలో ప్రకటించారు. అధ్యక్ష, కార్యదర్శులను ఆయన అభినందించారు. ఎన్నికైన నూతన కార్యవర్గంను నియోజకవర్గ అధ్యక్షుడు వడ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షుడు కున్ రెడ్డి బాలకోటి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ యూనియస్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు టియుడబ్ల్యూజే (ఐజేయు) యునియన్ బలోపేతానికి తోడ్పడతాము. అదేవిధంగా మండలంలోని జర్నలిస్టు లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

తక్షణ సాయంతో బాధిత కుటుంబానికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

డిండి, జూన్ 03,(ప్రజాజ్యోతి)

డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో చోటుచేసుకున్న విషాద ఘటనలో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలానికి చెందిన గొర్ల కాపరి ఎల్లయ్యతో పాటు 136 గొర్రెలు మృతి చెందడం తీవ్ర విషాదానికి గురి చేసిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు.ఘటన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బాలు నాయక్ ఘటనా స్థలానికి చేరుకుని

పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆవేదనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కుటుంబానికి ప్రభుత్వం తరఫున తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే బాధితుల స్వస్థల ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తో ఫోన్‌లో మాట్లాడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.తదుపరి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్ మృతుడు ఎల్లయ్య మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సహాయంగా యాదవ సంఘం తరఫున రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గొర్ల కాపరులు తమ జీవనాధారమైన గొర్రెలకు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని సూచించారు. ఇలాంటి అనుకోని ఘటనలు ఎదురైనప్పుడు బీమా రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, గొర్రెలు మరియు మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత–తిరుపతయ్య, కార్పొరేషన్ డైరెక్టర్ క్యామ మల్లేష్, సంబంధిత శాఖల అధికారులు, యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పాల్గొన్నారు.

పోస్టల్ సేవల విస్తరణకు ప్రాధాన్యం.. డి.ఎస్.వి.ఆర్. మూర్తి

కోదాడ టౌన్, జూన్ 3 (ప్రజా జ్యోతి):

కోదాడలోని సానా ఇంజినీరింగ్ కళాశాల సెమినార్ హాల్‌లో హుజూర్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని బీపీఎంలు, ఏబీపీఎంల సమీక్షా సమావేశం తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డి.ఎస్.వి.ఆర్. మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ సేవల విస్తరణ, డిజిటల్ సేవల ప్రోత్సాహం, శాఖల పనితీరు మెరుగుదలపై ఆయన పలు సూచనలు చేశారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు పోస్టల్ శాఖ వ్యాపారాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో సూర్యాపేట డివిజన్ సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ నరహరి, ఇన్‌స్పెక్టర్ సురేష్, సబ్ పోస్ట్‌మాస్టర్ కుమార్‌తో పాటు సుమారు 150 మంది పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

– పోచంపల్లి మండల ప్రధాన కార్యదర్శి గూని సురేష్

భూదాన్ పోచంపల్లి, జూన్ 3 (ప్రజాజ్యోతి)

వనస్థలిపురంలోని జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గూని సురేష్‌ను పోచంపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బి. అనంతయ్య సమక్షంలో జాతీయ చైర్మన్ కొల్లిశెట్టి లక్ష్మయ్య ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గూని సురేష్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దంగుల బాలరాజు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు స్వామి, పోచంపల్లి మండల అధ్యక్షులు కరగల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొని గూని సురేష్‌కు అభినందనలు తెలిపారు.

అమ్మ పేరుపై ప్రతి గ్రామంలో మొక్కలు నాటి జీవవైవిధ్యాన్ని కాపాడాలి: ఎంపీడీవో స్వర్ణలత

కొండమల్లేపల్లి, జూన్ 3, (ప్రజా జ్యోతి)

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అమ్మ పేరుపై ఒక చెట్టు కార్యక్రమాన్ని ఎంపీడీవో స్వర్ణలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు తెలంగాణ జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణలత మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయితీలో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామ స్థాయిలో జీవవైవిధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయితీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు.మండల కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కనైనా నాటాలని పిలుపునిచ్చారు. ఒక చెట్టు ఆరుగురు కుటుంబ సభ్యులకు జీవితకాలం సరిపడా ఆక్సిజన్‌ను అందిస్తుందని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, ప్రకృతిని కాపాడటంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వినోద్ తో పాటు మండల అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

హాలియా,జూన్3(ప్రజా జ్యోతి)

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని కొత్తపల్లి సర్పంచ్ అలుగుల బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు.బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఆంగ్ల బోధన,కంప్యూటర్ శిక్షణ,ప్రత్యేక తరగతులు,చక్కటి చేతిరాత శిక్షణ ఉచిత పాఠ్య పుస్తకాలు మధ్యాహ్న భోజనం పరిశుభ్రమైన నీరు అనుభవం గల ఉపాధ్యాయులు వంటి సదుపాయాలను అందిస్తోందన్నారు.గ్రామ ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపి పాఠశాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్,ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోక్య నాయక్,ఉపాధ్యాయులు చింతల వెంకటేశ్వర్లు,దివ్య లక్ష్మి,సరిత, గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పిఆర్టియు టిఎస్ కమిటీ వైస్ చైర్మన్ గా యుగేంధర్

నాంపల్లి, జూన్,03(ప్రజా జ్యోతి):పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అకాడమిక్ గైడెన్స్ కమిటీ వైస్ చైర్మన్‌గా నల్లగొండ జిల్లా, నాంపల్లి మండల కేంద్రానికి చెందిన నక్క యుగంధర్ ఎన్నికైనారు. ప్రస్తుతం ఆయన మండలంలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పుల్గం దామోదర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ సంయుక్తంగా నియామక పత్రాన్ని విడుదల చేశారు. విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న నక్క యుగంధర్ కి ఈ బాధ్యతలు అప్పగించడంపై ఉపాధ్యాయులు, మిత్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు శిక్ష

రూ. 11 లక్షలు చెల్లించాలని కోదాడ కోర్టు తీర్పు

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా

కోదాడ టౌన్,జూన్ 3 (ప్రజా జ్యోతి):

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ కోదాడ కోర్టు బుధవారం తీర్పు వెల్లడించింది. కోర్టు వివరాల ప్రకారం 2016వ సంవత్సరంలో కోదాడ పట్టణానికి చెందిన కర్నాటి అశోక్ వద్ద నుంచి ఎలగందుల శ్రీనివాసరావు రూ. 11 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆ మొత్తానికి అశోక్‌కు చెక్ ఇచ్చాడు. అయితే, ఆ చెక్కును బ్యాంకులో వేయగా ఖాతాలో తగినంత సొమ్ము లేకపోవడంతో బౌన్స్ అయింది. దీనిపై బాధితుడు అశోక్ కోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడు శ్రీనివాసరావుకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు, చెక్ మొత్తమైన రూ. 11 లక్షలను బాధితుడికి చెల్లించాలని కోర్టు తీర్పునిచ్చింది. ఈ మొత్తాన్ని నెల రోజుల్లోగా చెల్లించని పక్షంలో, అదనంగా మరొక నెల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. బాధితుడి తరఫున న్యాయవాది కంచర్ల శరత్ కుమార్ కోర్టులో వాదనలు వినిపించారు.

ఘనంగా ప్రపంచ సైకిల్ దినోత్సవ వేడుకలు

ఆలేరు జూన్ 3 ప్రజాజ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో యువభారత్ జిల్లా సౌజన్యంతో ప్రెస్ క్లబ్ ఆవరణంలో ప్రపంచ సైకిల్ దినోత్సవ వేడుకలను ప్రిన్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ స్కూల్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో విద్యార్థిని యువజనలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సైకిల్ తొక్కారు అనంతరం వారు సైకిల్

తొక్కడం వల్ల మాట్లాడుతూ మనిషి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ ఉంటుందని నినాదాలు చేస్తూ ఊరేగించారు. సైకిల్ తొక్కడం వల్ల చక్కెర వ్యాధి గుండె జబ్బులు ఇతర రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉండడానికి ఎంతో దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జు అశోక్, పత్తి రాజు, కటకం హరినాదు, చంద్రకుమార్ రాహుల్ తేజ సందీప్ తదితరులు పాల్గొన్నారు

జలశక్తి అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ రాజు నాయక్

మల్లేపల్లి , జూన్ 3, (ప్రజాజ్యోతి):

కేశ్య తండా గ్రామ పంచాయితీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో జలశక్తి అభియాన్ కార్యక్రమంపై కళాజాత ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో

నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు, కూలీలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామావత్ రాజు నాయక్ మాట్లాడుతూ రైతులందరూ జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పండ్ల తోటల పెంపకం, భూగర్భ జలాలు పెరిగే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి చేరేలా చేసి నీటి మట్టాలను

పెంచవచ్చని తెలిపారు.నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాల్లో నీటి వృథాను అరికట్టాలని సర్పంచ్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు రైతులకు ఉపాధి అవకాశాలు కూడా కలుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏపీవో రామచంద్రం మాట్లాడుతూ కార్మికులు కొలతల ప్రకారం నాణ్యతతో పనులు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన పనులకు అనుగుణంగా ప్రతి కార్మికుడు రోజుకు రూ.307 వరకు వేతనం పొందవచ్చని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గ్రామీణ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.కళాజాత బృందం పాటలు, నాటికల ద్వారా జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి హామీ పథకం ప్రయోజనాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించింది.ఈ కార్యక్రమంలో ఏపీఎం యాద్దయ్య,గ్రామ కార్యదర్శి సరస్వతి, సీసీ రాజేశ్వరి, టీఏ యాదయ్య, ఎఫ్ఏ రమేష్, కళాకారులు, వార్డు సభ్యులు, మేట్లు, కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ, జూన్ 3, (ప్రజాజ్యోతి):

శంకర నేత్రాలయ సౌజన్యంతో, ఎంవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుకెందర్ రెడ్డి తో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. మునుకుంట్ల వెంకట్ రెడ్డి, మునుకుంట్ల విద్యావతి, మునుకుంట్ల తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పేద ప్రజలు ఆరోగ్య సేవలను సులభంగా పొందేలా సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా పది రోజుల పాటు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చూపు సమస్యలతో

బాధపడుతున్న వారు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ అభినందించారు. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, సామాజిక ప్రముఖులు, వైద్య సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికికృషి చేస్తా.. జక్కల పరమేష్.

నల్గొండ జూన్ 3,(ప్రజాజ్యోతి):

ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తామని జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా టీయూడబ్ల్యూజే, ఐజేయు జిల్లా నూతన అధ్యక్షుడు జక్కల పరమేష్ అన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని వినాయక బ్యాంక్వెట్ హాలులో జరిగిన టీయూడబ్ల్యూజే, ఐజేయు జిల్లా మహాసభలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.?ఈ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర అధ్యక్షులు విరహతహల్లి ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పర్యవేక్షించగా, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం నూతన సారథులను ఎన్నికల అధికారి పి. ప్రభాకర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు.నల్లగొండ ?జిల్లా అధ్యక్షుడుగా జక్కల పరమేష్, ప్రధాన కార్యదర్శిగా దోటి శ్రీనివాసులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పరమేష్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఐజేయు సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, క్షేత్రస్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై నిరంతరం పోరాడతామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, కాలాతీతమవుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని అదేవిధంగా యూనియన్ అండదండలతో ప్రతి జర్నలిస్టుకు భరోసా కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, సంఘం నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు.

కొలనుపాక నూతన పంచాయతీ కార్యదర్శి ఉమేష్ కు సన్మానం

ఆలేరు జూన్ 3 ప్రజాజ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఉమేష్ నీ బుధవారం భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు, శ్రీనివాస్, రాజు, భాస్కర్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నిడమనూరు, జూన్ 03 (ప్రజాజ్యోతి):తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ యు డబ్ల్యూ జే – ఐజేయు) నిడమనూరు మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి బుధవారం నకిరేకల్ లో నిర్వహించిన జిల్లా మహాసభలో ప్రకటించారు. మహాసభల్లో బాగంగా బుధవారం మండల యూనియన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కూన్

రెడ్డి బాలకోటి రెడ్డి(తొలిసాక్షి), ప్రధాన కార్యదర్శిగా బత్తుల సూరయ్య(వార్త), ఉపాధ్యక్షుడుగా ఉమ్మడి వెంకట్ రెడ్డి (ప్రజాజ్యోతి), కోశాధికారిగా జువ్విరాజు (మన తెలంగాణ) కార్యవర్గ సభ్యుడుగా కంచర్ల రవీందర్ రెడ్డి (ది సౌత్ ఇండియా టైమ్స్) లను ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రకటించారు.

ధాన్యం కొనుగోలు పూర్తి ప్రక్రియ పరిశీలన

ఆలేరు జూన్ 3 ప్రజాజ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రం బుధవారంతో రైతుల నుండి ధాన్యం కొనుగోలు పూర్తి చేసి ధాన్యాన్ని మండల తాసిల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు మొత్తం 422 మంది 31, 344.40 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పూర్ణచంద్రరావు, కార్యదర్శి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలు ప్రారంభం నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి

వలిగొండ, జూన్ 3(ప్రజాజ్యోతి న్యూస్)

:ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం వలిగొండ మండలం లోతుకుంట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను

పరిశీలించారు.తరగతి గదులు, వసతి గృహాలు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతుల ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను పూర్తి చేసి విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.పనుల నాణ్యతలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించిన కలెక్టర్, విద్యార్థుల విద్యాభ్యాసానికి అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇకేపి ఆధ్వర్యంలో ముగిసిన వరి ధాన్యం కొనుగోళ్లు

నాంపల్లి, జూన్ , 03(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్లు బుధవారం నాడు విజయవంతంగా ముగిశాయని ఐకేపి ధాన్యం కొనుగోలు ఇంచార్జి కోరే అలివేలు అన్నారు. రైతులు 340 మందివి దొడ్డు రకం 16,935 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, వెలుగు సిసి వెంకటరమణ, ఐకేపీ కమిటీ సభ్యులు ఎండీ సల్మా, సుమలత, మల్లీశ్వరి, శ్రీలత, యాదమ్మ ఉన్నారు. ఇందుకు సహకరించిన రైతులకు, అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ

హాలియా,జూన్3(ప్రజా జ్యోతి)

వానాకాలం (ఖరీఫ్) సీజన్ లో సబ్సిడీపై పచ్చి రొట్టె జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అనుముల మండల వ్యవసాయ అధికారి వెంకన్న బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 30 కిలోలు బస్తా రైతు వాటా ధర రూ.2,452 జనము40 కిలోలు బస్తా రైతు వాటా ధర రూ.3110 మాత్రమేనన్నారు. జిలుగును పచ్చి రొట్టె ఎరువుగా సాగు చేయడం వల్ల నేలలో సేంద్రియ పదార్థం,నైట్రోజన్ స్థాయిలు పెరగడంతో పాటు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం పంట దిగుబడులు అధికం చేయడానికి పచ్చి రొట్టె సాగు చేసుకోవాలన్నారు.రసాయనిక ఎరువుల వాడకం తగ్గించడం వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు. విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు తీసుకొని అనుముల మండలంలోని పిఎసిఎస్ నందు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు సంప్రదించాలని సూచించారు.

గుమ్మడవెల్లి గ్రామపంచాయతీలో జాతీయ జెండాకు అవమానం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి

కొండమల్లేపల్లి, జూన్ 3, (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎగరవేసిన జాతీయ జెండా నిర్లక్ష్యానికి గురై నేలపై పడిపోవడం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఎగరవేశారు. అయితే సూర్యాస్తమయం లోపు జాతీయ జెండాను గౌరవప్రదంగా దింపి భద్రపరచాల్సి ఉండగా, సంబంధిత అధికారులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.బుధవారం వరకు జెండాను తొలగించకపోవడంతో జెండా కర్రకు కట్టిన జాతీయ పతాకం నేలపై పడిపోయి అవమానకర పరిస్థితిలో కనిపించింది. దీనిని గమనించిన గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగా లభించిన జాతీయ జెండాను గౌరవంగా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. జాతీయ పతాకం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులతో పాటు గ్రామపంచాయతీ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

భూగర్భ జలాల పెంపునకు రైతులు ప్రాధాన్యతనివ్వాలి:సర్పంచ్ తులసి రామ్ నాయక్

మల్లేపల్లి,జూన్03, (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం,'జలశక్తి అభియాన్' కార్యక్రమంలో భాగంగా కళాజాతా బృందంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెన్నారం గ్రామ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ కార్యక్రమాన్ని ప్రారంభించి, గ్రామాభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణపై దిశానిర్దేశం చేశారు.సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలశక్తి అభియాన్ పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో పండ్ల తోటల పెంపకానికి రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు.భూగర్భ జలాలు అంతరించిపోకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యతని పేర్కొంటూ వర్షపు నీటిని సంరక్షించేందుకు ప్రతి ఇంటికి తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఆయన గ్రామస్థులను కోరారు. నీటి కొరత లేకుండా చూసేందుకు భూగర్భజలాలు పెంచే పనులకు కూలీలు, రైతులు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సర్పంచ్ స్పష్టం చేశారు.రోజువారీ వేతనం రూ. 307 పొందాలి: ఏపీఓ రామచంద్రం

అనంతరం ఏపీఓ రామచంద్రం మాట్లాడుతూ కూలీలు ఫీల్డ్

అసిస్టెంట్ల సూచనల మేరకు కొలతల ప్రకారం పనులు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేసి రోజుకు 307 రూపాయల పూర్తి వేతనాన్ని పొందాలని ఆయన వివరించారు. కళాజాతా కళాకారులు తమ ఆటపాటల ద్వారా పథకం విశిష్టతను కూలీలకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏపీఎం యాదయ్య,గ్రామ సెక్రటరీ ధనవత్ కవిత గారు, ఉప సర్పంచ్ ఆంబోత్ కిషన్ నాయక్ గారు, సీసీ రాజేశ్వరి గారు, టీఏ యాదయ్య, ఎఫ్ఏ విజయ , వార్డు సభ్యులు, మేట్లు, కళాకారులు మరియు ఉపాధి హామీ పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ధ్యేయం... అభివృద్ధి పనుల్లో నాణ్యత ముఖ్యం -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

చిన్న చెరువు ఆధునీకరణ, మురుగునీటి శుద్ధి కేంద్రం పరిశీలిన

మిర్యాలగూడ, జూన్ 03,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. బుధవారం పట్టణంలోని చిన్న చెరువు ఆధునికరణ పనులు, మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని చెరువు కట్టను మరింత బలంగా నిర్మించాలనిఆదేశించారు. చెరువు కట్టపై ప్రజల కోసం వాకింగ్ ట్రాక్, లైటింగ్ ఏర్పాటు, గ్రీనరీ పెంపొందించే పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మీరు ఉపయోగంగా ఉన్న ఎస్టిపి ప్లాంట్ సామర్థ్యం, మురుగునీటి శుద్ధి ప్రక్రియ, సాంకేతికతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో ఎక్కడ నాణ్యత లోపించకూడదని కాంట్రాక్టర్లను, అధికారులను హెచ్చరించారు. ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లకుండా పబ్లిక్ హెల్త్ అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని కోరారు. నిర్దేశిత కాల పరిమితిలోగా పనులన్నీ పూర్తి చేసి, నీటి శుద్ధి ప్లాంటును, చెరువు సుందరీకరణను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,

డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కౌన్సిలర్ ఆర్క్ శ్రీజ, కాంగ్రెస్ నాయకులు బంటు లక్ష్మీనారాయణ, మేడ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి పేరుతో అడ్డగోలు మట్టి రవాణా....

అధికారులు స్పందించకపోతే మరో వారం రోజులు కొనసాగింపు.....

రాజాపేట, జూన్ 3 (ప్రజా జ్యోతి)రాజపేట మండలం మీదుగా అక్రమ మట్టి రవాణా గత 15 రోజులుగా యదేచ్ఛగా సాగుతోంది. రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలు ఈ వాహనాలు నడుస్తూనే ఉన్నాయి. అనుమతి పేరుతో అడ్డగోలు రవాణా చేస్తూ అదేమిటి అని అడిగిన వారిపై నిందలు బెదిరింపులు సంబంధిత కాంట్రాక్టర్ నుండి వస్తున్నాయి. గత నెల 20వ తేదీ నుండి ఈ నెల 9వ తేదీ వరకు 20 రోజులపాటు ఆలేరు మండలం కొలనుపాక పట్టా భూమి నుండి మట్టి రవాణా అనుమతిస్తూ మైన్స్ శాఖ చేసిన ఉత్తర్వుల ప్రకారం కాకుండా లక్షలు గడించాలని సంబంధిత అధికారుల కు తప్పుడు సమాచారం ఇస్తూ ఇష్టం వచ్చిన ప్రదేశాలకు ఇటుక బట్టీలకు మట్టి రవాణా సాగుతోంది. ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని రాజపేట మండల రైతులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

నోటు పుస్తకాలు పెన్నులు అందజేస్తున్న బొందుగుల సర్పంచ్.

రాజాపేట జూన్ 3 (ప్రజా జ్యోతి) బొందుగుల గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు అందజేయనున్నట్లు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. బుధవారం యాదగిరిగుట్టలోని ఆయన స్వగృహంలో బొందుగుల గ్రామ సర్పంచి పయ్యావుల ఎల్లయ్య కలిసి గ్రామ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని కోరగా ఆయన స్పందించారు. గ్రామంలో ప్రజలకు, గ్రామ అభివృద్ధికి అవసరమైన పనుల ప్రతిపాదన వెంటనే అందజేయాలని ఈ సందర్భంగా సర్పంచ్ కు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

పుట్టినరోజు సందర్భంగా నోటు పుస్తకాలు పెన్నులు అందజేత.....

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం పురస్కరించుకొని బొందుగుల గ్రామ సర్పంచి పయ్యావుల ఎల్లయ్య నోటు పుస్తకాలు పెన్నులు బీర్ల ఐలయ్యకు అందజేసి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు చెబుతూ జన్మదినం సందర్భంగా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేయాలని, తన వద్దకు శాలువలు పుష్పగుచ్చాలు తీసుకురావద్దని నోటు పుస్తకాలు పెన్నులు ఇవ్వాలని బీర్లు ఎల్లయ్య చెప్పారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

– ఆర్డీఓకు గ్రామస్తుల వినతి

చౌటుప్పల్, జూన్ 3 (ప్రజా జ్యోతి)

దేవలమ్మ నాగారం చెరువును పరిరక్షించాలని కోరుతూ గ్రామస్తులు, పాలకవర్గ సభ్యులు బుధవారం చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. చెరువు పరిధిలో అక్రమంగా మట్టి పోసి వ్యవసాయ భూములుగా మారుస్తూ, నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు భూములను ఆక్రమిస్తున్న వారిని గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. చెరువు విస్తీర్ణం తగ్గిపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడటంతో పాటు వర్షాకాలంలో ముంపు ప్రమాదం పెరిగే అవకాశం ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి చెరువును ఆక్రమణల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఎస్ ఐ ఆర్ ముందస్తు మ్యాపింగ్ త్వరితంగా పూర్తి చేయాలి – ఆర్డివో రమణారెడ్డి

మిర్యాలగూడ,జూన్ 03,(ప్రజాజ్యోతి):– ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ(ఎస్ఐఆర్) ముందస్తుగా మ్యాపింగ్ కనీసం 85 శాతం పూర్తి చేయాలని మిర్యాలగూడ ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి కోరారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన బూత్ లెవెల్ సూపెర్వైజర్స్, బూత్ లెవెల్ ఆఫీసర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ లో మ్యాపింగ్ సంతృప్తికరంగా జరిగిందని మిర్యాలగూడ పట్టణంలో ఓటర్లు 93,207 మంది ఉండగా 56,384మంది మ్యాపింగ్ జరిగిందని, మండలంలో 55,672 ఓటర్లకు గాను 44,530 మంది ఓటర్ల మ్యాపింగ్ జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ఈ నెల 15నుండి ప్రారంభం కానున్నదని అప్పటిలోగా కనీసం 85 శాతం చేయాలని ఆయన కోరారు. ఓటర్ జాబితాలో 2002 నాటి జాబితా మ్యాపింగ్ కై ఉదయం సాయంత్రం చల్లటి వేళ ఇంటింటికి తిరిగి చేయాలని ఆయన కోరారు. పూర్తి నిబద్ధత, అంకితభావంతో పని చేయాలని ఆయన కోరారు. సమావేశంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్, మునిసిపల్ కమీషనర్ శ్రీజారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రింగు ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ కల్పన పాల్గొన్నారు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

మోత్కూరు, జూన్ 3 (ప్రజా జ్యోతి):

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన సారగండ్ల లింగమ్మ కు ప్రభుత్వ నుండి మంజూరైన రూ.56,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. వారితో సోషల్ మీడియా కన్వీనర్ పాలోజు శేఖర చారి ఉన్నారు.

బాక్సింగ్ విజేతకు తహశీల్దార్, ఎస్ఐ లు అభినందనలు

నిడమానూరు,జూన్ 03 (ప్రజాజ్యోతి):నిడమానూరు మండలం వెనిగండ్లకు చెందిన చింతమల్ల నిపుణ్ (15) అండర్-17 జూనియర్ బాయ్స్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ నేపథ్యంలో మండల తహశీల్దార్ కృష్ణయ్య, ఎస్ఐ విజయ్ కుమార్ నిపుణు ను ఘనంగా సన్మానించారు. బాలుడిని గ్రామస్థులు అభినందించారు. నిపుణు మరెన్నో విజయాలు సాధించాలని ఆక్షాంక్షించారు.ఈ కార్యక్రమంలో చింతమల్ల నాగయ్య, వెంకన్న, రవి ,తదితరులు ,పాల్గొన్నారు.

రాజాపేట టీ యూ జే ఏ సి నూతన కమిటీ

రాజపేట, జూన్ 3(ప్రజా జ్యోతి) టీయూజేఏసి రాజపేట మండలం మహాసభ ఆధ్వర్యంలో టియుజెఏసి మండల అధ్యక్షునిగా ఠాకూర్ ప్రమోద్ సింగ్ ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. మహిళ అధ్యక్షురాలిగా ఎడ్ల బాలలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శిగా మారోజు కుమారస్వామి, రామిండ్ల నరేందర్ ని, ఆడెపు రమాదేవిని కోశాధికారి బిల్ల శీను, ఉపాధ్యక్షులుగా చింతల దాసు, కార్యదర్శి ఎడ్ల సత్తిరెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ కొన్నే శివశంకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు తమ్మల శోభారాణి, జిల్లా అధ్యక్షులు గాజుల యాదగిరి, జిల్లా బిజెపి అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, బాల్ రెడ్డి, బోళ్ల రాఘవ రెడ్డి, రాజిరెడ్డి, నరసింహులు, రామిళ్ళ సుధాకర్ రెడ్డి, కొన్ని శివశంకర్, చంద్రమౌళి, సుగుణమ్మ,అనిత, విజయ, స్వరూప, పాల్గొన్నారు.

మరోసారి బాసర ట్రిపుల్ ఐటీలో ఐదుగురు విద్యార్థులు ఎంపిక

రాజాపేట జూన్ 3 (ప్రజా జ్యోతి)

రాజపేట మండలం రఘునాథపురం జెడ్పీహెచ్ఎస్‌కు మరో అరుదైన గుర్తింపు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందితే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని నిరూపిస్తూ, ఈ విద్యా సంవత్సరంలో ఐదుగురు విద్యార్థులు ప్రతిష్టాత్మక బాసర ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ)లో ప్రవేశానికి ఎంపికయ్యారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై పెరుగుతున్న విశ్వాసం

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలంటే నిర్లక్ష్య భావన ఉండేది. కానీ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందుతున్న ప్రోత్సాహంతో పరిస్థితులు పూర్తిగా మారాయి. రఘునాథపురం జెడ్పీహెచ్ఎస్ కూడా ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది.పాఠశాలలో విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల బోధన మాత్రమే కాకుండా పోటీ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ, వ్యక్తిత్వ వికాసం, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్నారు.

ట్రిపుల్ ఐటీలో ఐదుగురికి అవకాశం

బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం సాధించడం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఒక గొప్ప అవకాశంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో రఘునాథపురం పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాల చరిత్రలో మరో విజయంగా నిలిచింది. క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ముందుకు సాగిన విద్యార్థులు ఈ ఘనత సాధించారు.

ఉపాధ్యాయుల అంకితభావమే విజయ రహస్యం

విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల కృషి కీలక పాత్ర పోషించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించింది. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారి బలహీనతలను గుర్తించి తగిన సూచనలు అందించింది.

తల్లిదండ్రుల సహకారం అభినందనీయం

విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో

దోహదపడింది. పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ చూపుతూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పాఠశాల వర్గాలు పేర్కొంటున్నాయి.

గ్రామానికి గర్వకారణం

ఒకే పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందడం గ్రామానికి గర్వకారణంగా మారింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోరని మరోసారి రుజువైంది. ఈ విజయం రానున్న తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

అభినందనల వెల్లువ

ట్రిపుల్ ఐటీలో ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరోసారి నిరూపించింది.

మృతురాలి కుటుంబానికి సాయం

రాజాపేట జూన్ 3 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో ఇటీవల మరణించిన సుంకరపల్లి లక్ష్మి కుటుంబానికి బుధవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ద్వారా 50 కిలోల బియ్యం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే మల్లయ్య ,బొద్దుల స్వామి, కొండ అశోక్ కొండ మనోహర్, బొమ్మ జనార్ధన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బేటి పడావో బేటి బచావో పై ప్రచారం

కళాకారులను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

సంస్థాన్ నారాయణపురం,

జూన్ 03, (ప్రజాజ్యోతి) : బేటి పడావో బేటి బచావో కార్యక్రమం పై బుధవారం సాంస్కృతిక సారధి కళాకారులు ప్రచారం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్య, బాలికా సంరక్షణ, సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచకొండ రమేష్ బాబు, చిలువేరు అంజయ్య, ఉప్పల నాగరాజు, కొండా నవీన్ గౌడ్, బానోతు కిరణ్, వడ్డేపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో అక్రమాలకు పాల్పడితే చర్యలు

- ఫిర్యాదుల నేపథ్యంలో చెరువును సందర్శించిన ఎంఆర్ఓ

- పూడ్చివేతదారులను గుర్తించి నోటీసులు జారీ చేయాలని ఆదేశం

చౌటుప్పల్, జూన్ 3 (ప్రజా జ్యోతి): చెరువు శిఖం భూముల్లో అక్రమంగా మట్టి పోసి ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని చౌటుప్పల్ ఎంఆర్ఓ వీరబాయి అన్నారు . దేవలమ్మనాగారం చెరువులో మట్టి పోస్తున్నారన్న ఫిర్యాదు మేరకు బుధవారం ఆమె ఆర్ఐ రాంరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువులో మట్టి పోసిన ప్రాంతాలను తనిఖీ చేసిన ఎంఆర్ఓ, అక్రమాలకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూముల్లో పూడ్చివేతలు, అనుమతులు లేని నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. చెరువుల పరిరక్షణ విషయంలో రాజీపడబోమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

5న ప్రతి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం నిర్వహించాలి...!

- డి ఎల్ పి ఓ రాఘవరావు

మిర్యాలగూడ,జూన్03,(ప్రజాజ్యోతి):

ఈ నెల 5న ప్రతి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ

దినోత్సవంనిర్వహించాలని మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు ఆదేశించారు . బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో పర్యావరణముపై ప్రజలకు అవగాహనా కల్పించాలని ఆయా గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులను ఆదేశించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 4, 6, 8న పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేష్ ఉన్నారు.

బెస్ట్ అవైలబుల్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 03(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో చదువుతున్న ఎస్సీ విద్యార్థినీ విద్యార్థుల కొరకు 2026-27 విద్యా సంవత్సరంకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ క్రింద ఇంగ్లీష్ మీడియంలో 1వ తరగతి డే స్కాలర్, 5వ తరగతి రెసిడెన్సియల్ విధానంలో విద్యనభ్యసించుటకు దరఖాస్తులు కోరనైనదని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 2026 ఏప్రిల్ 1 తర్వాత గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారికి ఒక లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో నివసించే వారికి రూ.2 లక్షల లోపు ఉండవలెనని తెలిపారు. కుల, ఆదాయ, నివాస, జనన ధృవీకరణ పత్రం మీ సేవా ద్వారా ధృవీకరణ పత్రం, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల బోనిఫైడ్ సర్టిఫికెట్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయం, రూమ్ నెం. ఎఫ్3, మొదటి అంతస్తు, కలెక్టరేట్ కాంప్లెక్స్, సూర్యాపేట నందు దరఖాస్తు ఫారాలు పొందవచ్చని పేర్కొన్నారు.

అంకతి అన్వేష్ కుటుంబాన్ని ఎల్లవేళలా ఆదుకుంటాం

?మృతుడి చిత్రపటానికి నివాళులర్పించిన పెరిక సంఘం కార్పొరేషన్ చైర్మన్ దొంగరి డీవీ

పరామర్శించిన సీనియర్ జర్నలిస్ట్ ధనియాకుల, సర్పంచ్ మచ్చ వెంకటేశ్వర్లు

?కోదాడ రూరల్ , జూన్ 3 ప్రజాజ్యోతి:

ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన అంకతి అన్వేష్ కుటుంబాన్ని ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు భరోసా ఇచ్చారు. బుధవారం హుజూర్‌నగర్ మండలం కర్కాలగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన అంకతి అన్వేష్ పెద్దకర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దొంగరి వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్ట్ ధనియాకుల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మచ్చ వెంకటేశ్వర్లులతో కలిసి మృతుడి నివాసానికి వెళ్లారు. ?అక్కడ ఏర్పాటు చేసిన అన్వేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తీవ్ర శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ గాఢ సానుభూతిని ప్రకటిస్తూ ధైర్యం చెప్పారు. యువకుడైన అన్వేష్ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.?ఈ పరామర్శ కార్యక్రమంలో మృతుని తండ్రి అంకతి కృష్ణయ్య, తల్లి సుజాత, తమ్ముడు రాకేష్‌లతో పాటు స్థానిక నాయకులు దొంగరి వెంకన్న, గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

పాఠశాలల నిర్మాణం పై సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదు

గత ప్రభుత్వంలో మంజూరైన పాఠశాలలు నేటికీ పూర్తి చేయలేదు

బిఆర్ఎస్ గట్టుప్పల మండల అధ్యక్షుడు ఇడం కైలాసం ఆరోపణ

సంస్థాన్ నారాయణపురం,
జూన్ 03, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖ మంత్రిగా ప్రభుత్వ పాఠశాలల నిర్మాణాలను పట్టించుకోవడంలేదని గట్టుప్పల మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎడం కైలాసం విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు మన బడి పథకంలో గట్టుప్పల మండల కేంద్రంలో మంజూరు చేసి బేస్ మెంట్ లెవెల్ వరకు నిర్మాణం చేసిన పాఠశాలలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పాఠశాలల నిర్మాణం పూర్తి చేస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఇలాంటిది వదిలేసి ఇంటిగ్రేటెడ్ స్కూలుకు భూమి పూజలు చేశారు తప్ప భవనాలను నిర్మించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ వైఖరి వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బ తింటున్నదనీ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నిర్మాణంలో ఆగిపోయిన పాఠశాలలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యమకారులందరికీ న్యాయం చేస్తాం...!

ఉద్యమకారుల ఎంపిక కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి

మిర్యాలగూడ, జూన్ 03,(ప్రజాజ్యోతి):

తొలి దశ,మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనీ కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన ఉద్యమకారులందరికీ న్యాయం చేస్తామని ఉద్యమకారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యుడు

మోతే శోభన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంపురస్కరించుకొని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన ఉద్యమకారుల సన్మాన, కళాకారుల ఆటపాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేసే విషయంలో గత ప్రభుత్వ విఫలమైందని ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నిజమైన తెలంగాణఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వ పరంగా సహాయం చేసేందుకు కమిటీని నియమిచ్చిందని చెప్పారు.తెలంగాణ ఉద్యమకారుల విరోచత పోరాటంతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యపడిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ చేసుకున్న అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్) మాట్లాడుతూ ఉద్యమకారుల త్యాగాలు వెలకట్టలేనిదని వారీ త్యాగఫలమే రాష్ట్ర ఏర్పాటుకుదోహదపడిందని అన్నారు. అందరు ఉద్యమకారులను గుర్తించేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రభుత్వపరంగా ఉద్యమకారులను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటు సరిహద్దు అయిన వాడపల్లి బ్రిడ్జిపై అడ్డుగోడకట్టి ఆంధ్రుల రాకపోకలను అడ్డుకొని ఉద్యమ తీవ్రతను తెలంగాణ ఏర్పాటు ఆకాంక్షనుతెలియజేశామని గుర్తు చేశారు. ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడం గొప్ప పరిణామమని అన్నారు. అనంతరం తొలి దశ, మలి దశ తెలంగాణ ఉద్యమం పాల్గొన్న ఉద్యమకారులను మెమొంటో,శాలువ, పూల దండ,ప్రశంస పత్రాలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాకారుల ఆటపాట ఆకట్టుకుంది. కార్యక్రమానికి తెలంగాణ జేఏసీ చైర్మన్ మాలి ధర్మపాల్,ఉద్యమకారుల ఫోరం నాయకుడు మాలోత్ దశరథ్ నాయక్ లు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి,ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, సర్పంచ్ బెజ్జం సాయి, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు,టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు క్రాంతి కుమార్, నాయకులు యాదగిరి రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి,గంధం సైదులు, ధూళిపాల కళావతి, నగేష్,అభినవ్, ఖాజా మొయినుద్దీన్, చిలుక వీరారెడ్డి,షోయబ్ ,బంటు రమేష్, లింగా నాయక్, జయరాజు, కళాకారులు నకిరేకంటి కిరణ్ కుమార్, బచ్చాల కూరి శ్రీనివాస్, దారం మల్లేష్ యాదవ్,సుదర్శన్, అరుణ పాల్గొన్నారు.

హమాలీలు, లారీల కొరతతో అన్నదాతల అవస్థలు

కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం.. దిక్కుతోచని స్థితిలో రైతులు

భూదాన్ పోచంపల్లి, జూన్ 03 (ప్రజాజ్యోతి):

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు, లారీల కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు అవస్థలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చినప్పటికీ సకాలంలో తూకం వేయడం, లోడింగ్ చేసి మిల్లులకు తరలించడం జరగకపోవడంతో ధాన్యం నిల్వలు కేంద్రాల్లో పేరుకుపోతున్నాయి.

కొన్ని రోజులుగా లారీల కొరత కారణంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో జాప్యం జరుగుతుండగా, హమాలీల కొరతతో లోడింగ్ పనులు కూడా మందగిస్తున్నాయి. దీంతో రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. అకాల వర్షాల భయం ఒకవైపు, ధాన్యం నిల్వల భద్రత మరోవైపు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

మండలంలోని పలు గ్రామాల రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి నేల రోజులకుపైగా వేచి చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని, దీంతో నష్టపోయే పరిస్థితి నెలకొంటుందని అంటున్నారు. కేంద్రాల్లో తగిన టార్పాలిన్లు, రక్షణ చర్యలు కూడా పూర్తిస్థాయిలో లేకపోవడంతో రైతుల ఆందోళన మరింత పెరుగుతోంది. ప్రభుత్వం వెంటనే అదనపు హమాలీలను నియమించి, అవసరమైన లారీలను అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రైతుల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

గంజాయి నిర్మూలన లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ తనిఖీలు

హుజూర్ నగర్,జూన్ 03 (ప్రజా జ్యోతి):

పట్టణంలో గంజాయి నిర్మూలన లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' తనిఖీలు నిర్వహించినట్లు పట్టణ ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది హుజూర్ నగర్ మండల కేంద్రంలో బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో గంజాయి లాంటి మాదకద్రవ్యం యువతని, సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా, సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జనగణన 2027 సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 03(ప్రజాజ్యోతి):జనగణన-2027 సర్వే దేశాభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని, ప్రజలందరూ ఎన్యూమరేటర్లకు సహకరించి తమ వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ పిలుపునిచ్చారు.ఇంటింటికి వచ్చే సర్వే సిబ్బందికి సరైన సమాచారం అందించి జనగణన విజయవంతం కావడానికి తోడ్పడాలని సూచించారు.జనగణన 2027 సర్వేలో భాగంగా బుధవారం అధికారులు కలెక్టరేట్ కు వెళ్లి జిల్లా కలెక్టర్ నమోదు చేసిన వివరాలను వెరిఫికేషన్ పూర్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ద్వారా సేకరించే గణాంకాలు ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రజలు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా సర్వేలో పాల్గొని ఖచ్చితమైన వివరాలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

సకల జనులతో కలిసి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, జూన్ 03,(ప్రజాజ్యోతి):

భారత రాజ్యాంగ నిర్మాత ఒకరు... అహింస పరమో ధర్మః అంటూ సత్యాగ్రహంతో స్వాతంత్ర్యం సమపార్జించిన మహాత్ముడు ఒకరు... అణగారిన వర్గాలను అక్కున చేర్చుకొని విద్య విజ్ఞానాన్ని అందించి జనార్ధన చేసిన నేత మరొకరు.. వారి ఆదర్శాలను భావితరాలకు గుర్తుండేలా ఆ మహనీయుల విగ్రహాలను సకలజనులతో కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభ

సందర్భంగా ఆవిష్కరించారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్).మంగళవారం పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే కాంస్య విగ్రహాలను మాజీ ఎమ్మెల్సీ చీఫ్ విప్ ధీరావత్ భారతి రాగ్యా నాయక్ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష, సామాజికవేత్త డాక్టర్ రాజు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గాంధీజీ బోధించిన అహింస, అంబేద్కర్ అందించిన సామాజిక సమానత్వం, ఫూలే ఆశించిన బహుజన విద్య వికాసాల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం పురోగమిస్తుందన్నారు. అదే స్ఫూర్తితో సమస్యలపై అందరం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. కోదాడ- జడ్చర్ల హైవే గా రూపాంతరం చెందిన సాగర్ రోడ్ లో ఇబ్బందికరంగా ఉన్న మహనీయులు, వివిధ కుల రాజకీయ పార్టీల నేతల విగ్రహాలను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా సముచితమైన స్థానంలో అందరి ఆమోదంతో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనితో పాటు ట్రాఫిక్ సమస్యలను కట్టడి చేసేందుకు ఏర్పాటుచేసిన డివైడర్లను ప్రజల అభిప్రాయం మేరకు మరికొన్ని చోట్ల తొలగించి యూటర్న్ ఏర్పాటు చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. తాము తీసుకునే నిర్ణయాలు ప్రజల మంచి కోసమే ఉంటాయని కానీ కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటి పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించేందుకు శక్తి వంచన లేకుండా తాను కృషి చేస్తానన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, దేశిడిశేఖర్ రెడ్డి, ఆడోత్ అశోక్, సర్పంచ్ బెజ్జం సాయి, వివిధ కుల, రాజకీయ, విద్యార్థి సంఘాల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతమ్మగూడెం పరిశ్రమల కాలుష్యంపై స్పీకర్‌కు వినతి

భూదాన్ పోచంపల్లి, జూన్ 3 (ప్రజాజ్యోతి):

మండలంలోని అంతమ్మగూడెం గ్రామ పరిసర ప్రాంతాల్లోని రసాయన పరిశ్రమలు తీవ్ర వాయు, జల కాలుష్యానికి పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ గ్రామస్థులు తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ సమీపంలో ఉన్న హజేలో లాబరేటరీ, శ్రీ జయ లాబరేటరీస్, వినీత్ లాబరేటరీస్, బృందావన్, కెమిక్ లైఫ్ సైన్స్, ఆప్టిమస్, విజె సాయి, ఎస్ వి ఆర్ లాబరేటరీస్, ఆర్కిమెడిస్, రావుస్ లేబరేటరీస్, సెన్సేషనల్ అగ్రిసెన్సెస్, ఎస్ వి ఆర్ ట్రేడర్స్ తదితర పరిశ్రమల నుంచి వెలువడుతున్న ప్రమాదకర రసాయనాల కారణంగా భూగర్భ జలాలు కలుషితమై, వ్యవసాయం దెబ్బతినడంతో పాటు గ్రామ ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. బోరు బావుల నీటిలో టిడిఎస్ విలువలు ప్రమాదకర స్థాయికి చేరాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదికల్లో కూడా కొన్ని పరిశ్రమల కాలుష్య ఉల్లంఘనలు గుర్తించినప్పటికీ చర్యలు లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు.

పరిశ్రమల కాలుష్యం, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర దర్యాప్తు జరిపించి గ్రామ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పీకర్‌ను గ్రామస్థులు కోరారు.

రేగడి మట్టి డంపు సీజ్.

నాగారం జూన్ 03 ప్రజా జ్యోతి.

నాగారం మండల కేంద్రంలో నీ పెద్ద చెరువు శివారులో అక్రమంగా నిల్వచేసిన నల్లరేగడి మట్టి డంపును సీజ్ చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం నాగారం బంగ్లాకు చెందిన ఒక రైతు చెలకలో దాదాపు 150 ట్రిప్పుల రేగడి మట్టి నీ అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించి సీజ్ చేసినట్లు ఆర్ ఐ జార్జి తెలిపారు. డంప్ నిల్వ చేసిన చోట రెవెన్యూ ఇర్రిగేషన్ పోలీస్ లు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆద్వర్యం లో పంచనామా నిర్వహించారు.అనంతరం సంబంధిత వ్యక్తుల పై పిర్యాదు చేసి కేసు నమోదు చేయించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ శాఖ ఏ ఈ ఈ నవీన్ పంచాయతీ కార్యదర్శి కిరణ్ జి పి ఓ జోగారావు రైటర్ మల్లికార్జున్ కానిస్టేబులు నారాయణ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, జూన్ 3 (ప్రజా జ్యోతి)

రామన్నపేట మండల కేంద్రం నుంచి వేములకొండ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో బస్సును ప్రారంభించారు. నీర్నెముల, లక్ష్మాపురం, శోభనాద్రిపురం, కొత్తగూడెం, వేములకొండ గ్రామాల ప్రజలకు ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆ గ్రామాల ప్రజలు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని

ఆయన సందర్భంగా సూచించారు. మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేది ప్రభుత్వం కట్టుబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం జాన్ రెడ్డి, జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉప సర్పంచ్ మోటే రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమిరుద్దీన్, నాయకులు శంబాల వెంకటేష్, సాల్వేరు అశోక్, గుత్తా నరసింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, బత్తుల కృష్ణ గౌడ్, ఎండి అక్రమ్, మాడూరి జ్యోతి రామచంద్రరావు, కందిమల్ల గోపాల్ రెడ్డి, పైల వెంకటరెడ్డి, ఎండి నాసర్, మీర్జా బషీర్ బేగ్, వనం బిక్షం,పెద్దగోని వెంకటేశం, కేశవ దాస్ వెంకటేష్, యాదాసు యాదయ్య, కొమ్ము శేఖర్, గోరిగే శేఖర్, ఎండి అంజద్, ఆముద లక్ష్మణ్, కొమ్ము నాగరాజు, నోముల ప్రవీణ్ కుమార్, అశోక్, తదితరులున్నారు.

ప్రత్యేక వార్డు సభలను విజయవంతం చేయాలి..

మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర

4వ తేది నుండి 8వ తేది వరకు..

రోజుకు 12 డివిజన్ల చొప్పున

నాలుగు రోజులలో 48 డివిజన్లలో వార్డ్ సభలు పూర్తి చెయ్యాలి..

ప్రజారోగ్య పరిరక్షణ అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి..

నల్గొండ టౌన్ మే 3,(ప్రజాజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4వ తేది నుండి 8వ తేది వరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించే ప్రత్యేక వార్డు సభలను జయప్రదం చేయాలని నల్లగొండ మున్సిపల్ కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర కోరారు. బుధవారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో సెక్షన్ హెచ్ఎఓడీలు, వార్డు అధికారులు, పర్యవేక్షణ అధికారులు, శానిటరీ జవాన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 4వ తేది నుండి రోజుకు 12 డివిజన్ల చొప్పున నాలుగు రోజులపాటు 8వ తేది వరకు అన్ని వార్డుల్లో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి వార్డు అధికారి తనకు కేటాయించిన డివిజన్లో ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, అమృత్ మిత్ర గ్రూపులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.వార్డు సభల ద్వారా సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ రూల్స్- 2020, నాలుగు రకాల చెత్త వేరు చేయడం, ఈ- వేస్ట్ నిర్వహణ, వర్షాకాల సన్నద్ధత, డ్రైనేజీల శుభ్రత, తాగునీటి సరఫరా, నీటి నిల్వల నివారణ, వీధి దీపాల నిర్వహణ, మొక్కల పెంపకం, వర్షపు నీటి సంరక్షణ, ప్రజారోగ్య పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త మరియు ప్రత్యేక సంరక్షణ చెత్తను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించాలన్నారు. అలాగే రాబోయే వర్షాకాలంలో సంభవించే సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రజలను ముందస్తుగా చైతన్యపరచాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నగర ప్రజలందరూ తమ తమ డివిజన్లలో నిర్వహించే వార్డు సభలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సహాయ -నగర ప్రణాళికాధికారి జె.కృష్ణవేణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.అశోక్ కుమార్, అసిస్టెంట్ ఇంజినీర్లు ఎం.ఆసిమ్ బాబా, టి.ప్రవీణ్, కార్యాలయ సిబ్బంది. వార్డు అధికారులు, పర్యవేక్షణ అధికారులు, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిండుపానం బలి

చండూరు జూన్ 3 (ప్రజా జ్యోతి):-

నల్లగొండ జిల్లా చండూరు మండలం చొప్పరి వారి గూడెంలో విద్యుత్ తీగలు ప్రజలకు యమపాషాలుగా మారుతున్నాయి. చొప్పరి వారి గూడానికి చెందిన చొప్పరి చందు అలియాస్ చరణ్ అనే యువకుడు వయసు సుమారు 21 అతను ఉదయం భావి వద్ద బావి వద్ద ఉన్న చెట్లను నరికేస్తుండగా లెవెన్ కె.వి విద్యుత్ వైర్లు తెగి పడడంతో అక్కడ ఉన్న చొప్పరి చరణ్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.

విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్న కొడుకు కాలిపోయిన సంఘటన చూసిరోదిస్తున్నారు. గత నెల రోజుల క్రితం శిర్ధపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పదేళ్ల బాలుడికి న్యూస్టైన్ ఉన్న అధికారులు పట్టించుకోక ఆ బాలునికి విద్యుత్ తీగలు తగిలి ప్రమాదానికి గురై చికిత్స చేసి మోచేతి వరకు తీసివేయడం జరిగింది.ఆ ప్రమాదం జరిగి నెల తిరగకముందే చండూరు మండల పరిధిలోఈరోజు చొప్పరి వారి గూడెంలో మరో విషాదన ఘటన జరిగింది.

ఎట్టకేలకు తీరిన లో వోల్టేజ్ సమస్య...

హాలియా,జూన్3(ప్రజా జ్యోతి)

ఎన్నో ఎళ్లుగా లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు ప్రజల సమస్య ఎట్టకేలకు తీరింది.గత కొన్ని రోజులుగా వార్డు ప్రజలు లో వోల్టేజ్ కారణంగా ఫ్యాన్లు మోటార్లు ఫ్రిడ్జు పాడవుతు వస్తున్నాయి.ఈ సమస్యను మూడవ వార్డు ప్రజలు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం కలగలేదు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిచిన మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు మాట ఇచ్చి వెంటనే ప్రత్యేకంగా దృష్టి పెట్టడంతో నూతన ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయించారు. బుధవారం రాత్రి విద్యుత్ శాఖ సిబ్బంది కాంట్రాక్టర్ లతో కలిసి కనెక్షన్ ఇవ్వడంతో పాటు ప్రారంభించారు.ఈ సందర్భంగా తమ సమస్యను పరిష్కరించినందుకు మూడవ వార్డు ప్రజలు కాకునూరి చిన్న నారాయణ,వాసుదేవుల ఉపేందర్ రెడ్డి,నెమలి వెంకట్ రెడ్డి, ఇరుమాది పాపిరెడ్డి కొంగరి రమణయ్య,కోట శ్రీనివాస్ చౌదరి, చిందే లక్ష్మణరావు,కట్ట మనోహర్ లు పాల్గొని సమస్యను తీర్చిన కౌన్సిలర్ వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.